RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com    అక్షరనిజం నగరనిజం    తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

| సంపుటి : 13 | సంచిక : 76 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 8 ఆదివారం,జూన్,2025 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## ప్రజాపాలనలో పేదోడి సొంతింటి కల సాకారం

- కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి
- ఆరుట్లలో ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపనలు



ఇబ్రహీంపట్నం, జూన్ 7 ( నగరనిజం ) : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఏర్పడిన ప్రజా ప్రభుత్వంలోనే పేదల సొంతింటి కల నెరవేరుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. శనివారం మంచాల మండల పరిధిలోని ఆరుట్ల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా మంజూరైన నూతన ఇండ్లకు ముగ్గులు పోసి నిర్మాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో గ్రామంలో ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్ళు వచ్చేలా చూస్తామని పేర్కొన్నారు. పేదోడు సొంతింట్లో ఆత్మగౌరవంతో బతకాలన్నదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి పరుస్తూ, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా కృషి చేస్తామని అన్నారు. పేదల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయమన్నారు. అర్హులుగా ఉండి ఇందిరమ్మ ఇళ్లు రాలేదని ఎవ్వరూ బాధపడాల్సిన అవసరం లేదని, మరో విడతలో తప్పకుండా వస్తుందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలంతా అండగా నిలవాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇల్లు నిర్మించుకోవాలన్నారు. కార్యక్రమంలో మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరే హనుమంత్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్, మాజీ సర్పంచులు సుంకరి పాండరీనాథ్, అనంగల్ల యాదయ్య, మాజీ ఎంపీటీసీలు నూకం సత్తయ్య, లాలగారి శ్రీకాంత్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెరుకు నర్సింహా, బుట్టి కృష్ణ, కంబాలపల్లి బుగ్గరాములు, మార బౌరమ్మ, లక్ష్మణ్, కోరే యాదమ్మ బాబు, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్ష కార్యదర్శులు రావుల భాషయ్య, మార సురేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## కందుకూరు మండలంలో ఘనంగా బక్రీద్

- ఆలింగనాలతో ఆప్యాయంగా పలకరించుకున్న ముస్లింలు









కందుకూరు,జూన్ 7 (నగర నిజం) : మండలంలో పలు గ్రామాల్లో ముస్లిం లు బక్రీద్ పర్వదినాన్నిఘనంగాజరుపుకున్నారు. శనివారం కందుకూరు, నేదునూరు, కొత్తగూడ,పులిమామిడి, గూడూరు,లేమూరు,బేగంపేట,తదితర గ్రామాల్లో బక్రీద్ ను జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల కో–ఆర్డినేటర్ యండి. అఫ్జల్ బేగ్,ఎండి. ఖదీర్ లు మాట్లాడుతూ,ముస్లింల దైవభక్తికి,త్యాగనిరతికి,దాన గుణానికి నిదర్శనం బక్రీద్ అని ముస్లిం లు అత్యంత భక్తి శ్రద్దలతో,ఆనందోత్సాహాలనడుమ ఈపండుగ జరుపుకొని ముస్లిం సోదర,సోదరీమణులందరికీ బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలుపుకోవడం ఈ పండగకు ప్రతీక అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కో–ఆర్డినేటర్ యండి. అఫ్జల్ బేగ్,గ్రామ సంఘం అధ్యక్షులు నిజమోద్దీన్,ఫాసియొద్దీన్,అజారోద్దీన్, పర్వేజ్,ఫైజోద్దీన్,మున్వర్,ఆఫ్సర్,ఖలీం బేగ్,ఆమెర్ బేగ్,ఇబ్రహీం,కరీం బేగ్,సోహెల్ బేగ్,అఫ్రోస్ బేగ్,యాఫై,జిలాని,అవైస్, అమ్రూస్,కమాల్,జావీద్,జహంగీర్,అజీజ్ ఖాన్,ఎండి. షరీఫ్,ఎండి. ఖలీల్,దస్తగిరి,అజీజ్ పాషా ఖయ్యాం తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ వాడుతున్న డాక్టర్లు.....?

- ఆరోగ్య వ్యవస్థకు ముప్పు
- డాక్టర్ల వ్యక్తిగత జీవిత సమస్యలు
- రోగులపై ప్రభావం
- డాక్టర్లపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ కరువు
- జిల్లాలో వైద్యులు విచ్చలవిడిగా డ్రగ్స్ వాడుతున్నట్లు సమాచారం..?



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 7 నగర నిజం : వికారాబాద్ జిల్లాలో వైద్యం అందించే డాక్టర్ విచ్చలవిడిగా డ్రగ్స్ వాడుతున్నట్లు జిల్లాలో గుసగుసలు వినిపిస్తున్నాయి. ప్రజల జీవితాన్ని కాపాడే దేవుళ్ళుగా కనిపించే వైద్యులు స్వయంగా జీవితాన్ని నాశనం చేసుకునే దారిలో నడుస్తున్నారంటే ఇది భయానకమైన సత్యం. జిల్లాలో ఆరోగ్యాన్ని బలోపేతం చేయాల్సిన వైద్యులు స్వయంగా మత్తులో మునిగిపోతున్నారని వైద్యం చేయించుకోవడానికి వచ్చిన రోగులు వాపోతున్నారు. వైద్యులు డ్రగ్స్ వాడకం వల్ల రోగుల్లో కలవరం పెడుతున్నాయి. డ్రగ్స్ కు బానిసలుగా మారి జీవితాలు నాశనం చేసుకుంటూ వైద్యం కోసం వచ్చిన రోగులకు ఇష్టాను సారంగ వైద్యం అందిస్తున్నారని రోగులు మండిపడుతున్నారు. వైద్యులు మనకు ఆరోగ్య కాపలదారులు, వారు బలహీనపడితే సమాజం బలహీనమవుతుంది, మత్తు పదార్థాల బానిసత్వం నుంచి వారిని బయటపడే వలసిన అవసరం ఉన్నతాధికారులపై ఉందని ఉన్నత అధికారులు వైద్యులపై పకడ్బందీ పర్యవేక్షణ నిర్వహించి డాక్టర్లు డ్రగ్స్ వాడకుండా చూడాలని జిల్లా ప్రజలు జిల్లా వైద్య అధికారులను కోరుతున్నారు.

## పేరుకున్న చెత్త కుప్పలు.. పట్టించుకోని అధికారులు

- ఏడి చెత్త అడనే....
- వికారాబాద్ మున్సిపల్ కేంద్రంలో ఎక్కడ చూసినా చెత్తకుప్పలే
- విజృంభిస్తున్న మలేరియా, డెంగీ రోగాలు
- క్షేత్రస్థాయి తనిఖీలు చేపట్టని కమిషనర్
- మెరుగు పడని చెత్త సేకరణ
- జిల్లా కేంద్రంలో పడకేసిన పారిశుధ్యం





వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 7 నగర నిజం : వికారాబాద్ జిల్లా కేంద్రంలో పేరుకున్న చెత్త కుప్పలు పట్టించుకోని సంబంధిత అధికారులు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని రైతు బజార్ సిద్ధార్థ స్కూల్, సెయింట్ జూడ్స్ హై స్కూల్ పరిసర ప్రాంతంలో చెత్త పేరుకుపోయింది. దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వీధులలో చెత్త పేరకపోవడంతో స్థానిక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. కాలువల నుండి వచ్చే దోమలతో డెంగ్యూ, మలేరియా రోగాల బారిన పడుతున్నామని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమను చెత్త నుంచి విముక్తి కల్పించాలని వాపోతున్నారు. రోజు చెత్త బండి వస్తూనే ఉంది కానీ.. సిద్ధార్థ స్కూల్, సెయింట్ జూడ్స్ హై స్కూల్ పక్కన ఉన్న చెత్తను తొలగించడం లేదని ఆ ప్రాంత ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంలో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఎక్కడ చూసిన చెత్త పేరకపోయి ప్లాస్టిక్ బాటిల్, ప్లాస్టిక్ కవర్లు, వంటి చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయని వికారాబాద్ మున్సిపల్ ప్రజలు వాపోతున్నారు. వికారాబాద్ మున్సిపల్ కు ఏమైంది..? ప్రతి మున్సిపల్ వాసి మదిలో తొలుస్తున్న ప్రశ్న ఇది. ఎక్కడికక్కడే పేరకపోతున్న వ్యర్థాలు. దాడి చేస్తున్న దోమలు. విజృంభిస్తున్న రోగాలు.. కుక్కల సర్వవిహారం.. తడి పొడి చెత్త సేకరణల వైఫల్యం.. ఇలా చెప్పుకుంటూ పోతే వికారాబాద్ మున్సిపల్ ప్రతి అంశంలోను నిర్లక్ష్యం... అలసత్వం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. వికారాబాద్ మునిసిపల్ పరిధిలో గాడి తప్పిన పాలన. 50 వేల పైగా ఉన్న ప్రజలకు మున్సిపల్ పరిధిలో సేవలు సకాలంలో అందడం లేదు. క్షేత్రస్థాయి తనిఖీలు చేపట్టి.. పరిస్థితులను చక్కదిద్దాల్సిన అధికార యంత్రాంగం పట్టించుకోవడంలేదని పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## బేగంపేట పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన గజ్వేల్ ఏసిపి కె. నర్సింహులు

- రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి
- ప్రతిరోజు ఉదయం సాయంత్రం విజిబుల్ పోలింగ్ విధులు నిర్వహించాలి
- అంకితభావంతో విధులు నిర్వహించాలి
- ఫిర్యాదిదారులతో మర్యాదగా మాట్లాడి వారి సమస్యను పరిష్కరించాలి
- గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రత్యేక నిఘా ఉంచాలి
- సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి





రాయపోల్ మండలం, జూన్, 7,(నగర నిజం): పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలు మరియు వివిధ నేరాలలో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించారు. వర్టికల్ వారిగా విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గజ్వేల్ ఏసిపి మాట్లాడుతూ రిసెప్షనిస్ట్ ఫిర్యాదిదారులతో మర్యాదగా మాట్లాడాలని తెలిపారు, పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి దరఖాస్తు దారునితో మాట్లాడి సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయాలని తెలిపారు, సీజ్ చేసిన వాహనాలను సంబంధిత వాహన యజమానులకు సాధ్యమైనంత త్వరగా అందజేయాలని సూచించారు. విపిఓ వ్యవస్థను మెరుగుపరచాలని వారంలో రెండు మూడు సార్లు గ్రామాలను సందర్శించాలని సిబ్బందికి అధికారులకు సూచించారు. ప్రతి కేసులో పారదర్శకంగా పరిశోధన కొనసాగాలని తెలిపారు. కేడీలు, డిసీలు సస్పెక్ట్ లు రౌడీలపై మరింత నిఘా ఉంచాలని తెలిపారు, అధికారులు సిబ్బంది విధి నిర్వహణలో అలసత్వం వహించవద్దని తెలిపారు,రోడ్డు ప్రమాదాలను నివారణ గురించి ప్రతిరోజు ఉదయం సాయంత్రం వాహనాల తనిఖీ నిర్వహించి హెల్మెట్ సీట్ బెల్ట్ డ్రైవింగ్ లైసెన్స్ రిజిస్ట్రేషన్ డాకుమెంట్స్ ఇన్సూరెన్స్ తదితర అంశాలపై వాహనదారులకు అవగాహన కల్పించాలని తెలిపారు. గ్రామాలను సందర్శించినప్పుడు గ్రామాలలో ఏం జరుగుతుంది ఏం జరగబోతుందని ముందస్తు సమాచారం సేకరించాలని తెలిపారు. ప్రోయాక్టివ్ పోలీసింగ్ విధులు నిర్వహించాలన్నారు. సైబర్ నేరాలు, తదితర అంశాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు, ఇసుక, పిడిఎస్ రైస్, గంజాయి ఇతర మత్తు పదార్థాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. గ్రామాలను సందర్శించినప్పుడు గంజాయి ఇతర మత్తు పదార్థాలు బెట్టింగ్ సైబర్ నేరాల గురించి ప్రజలకు యువతి యువకులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బేగంపేట ఎస్ఐ మహిపాల్ రెడ్డి, ఏఎస్ఐ ప్రేమ్ రాజ్, పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## దాతర్ పల్లి గ్రామంలో బిజెపి సంకల్ప సభ సమావేశం




గజ్వేల్ మండలం , జూన్ , 7,(నగర నిజం) : రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు మెదక్ ఎంపీ శ్రీ మదవనేని రఘునందన్ రావు మరియు జిల్లా అధ్యక్షులు భైరి శంకర్ ముదిరాజు ఆదేశాల మేరకు గజ్వేల్ మండల బిజెపి అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్ అధ్యక్షతన బిజెపి మండల సంకల్ప సభ సమావేశం దాతర్ పల్లి గ్రామంలో నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర నాయకులు ఏల్లు రాంరెడ్డి, ఏరుప్పుల వెంకటరమణ ,ఉప్పల మధుసుధన్ ,మండల అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్ మాట్లాడుతూ 11 సంవత్సరాల మోదీ ప్రభుత్వం దృఢ సంకల్పంతో సాకారమైన అనేక లక్ష్యాలను గురించి, ఆయన నాయకత్వంలో బిజెపి కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన అద్భుతమైన పథకాలను ప్రజలకు చేరవేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉంటుంది అన్ని దానికి అనుగుణంగా మండలం లో ప్రతి బూతు స్థాయి వరకు మోడీ కార్యక్రమాలను పథకాలను తీసుకువెళ్లాలని ఈ సమావేశంలో సూచన చేయడం జరిగింది. గౌరవ దేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ సమర్థవంతమైన నిర్ణయాత్మక నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలో నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. వికసిద్భారత్ లక్ష్యం సహకారం దిశగా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతుంది అని అన్నారు, మరియు ఎన్నో చారిత్రాత్మక విజయాలతో మోది ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుంది అని, ఈ చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకొని యావత్ దేశం గౌరవ ప్రధానమంత్రి అభినందనలు తెలుపుతుంది అని అన్నారు, అదేవిధంగా ఆపరేషన్ సీందూర్ మరియు చారిత్రాత్మక విజయం సాధించిన నేపథ్యంలో శక్తివంతమైన భారతదేశంలో చూసి యావద్దేశం గర్విస్తుందని కొనియాడారు ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు వాంజరి రాజు, బారు చంద్రయ్య,భాస్కర్ రెడ్డి, ప్రభాకర్, ఇప్ప స్వామి,రామకంత్ ,మహేష్ చారి మరియు గ్రామ బుతు అధ్యక్షులు బాసు రాజు కార్యక్రమ కన్వీనర్లు బారు అరవింద్, శ్రీకాంత్ గౌడ్ మండల నాయకులు అనిల్,రాజు, వినోద్, శివప్రసాద్ , స్వామి, లక్ష్మణ్, చందు,శ్యాం కుమార్, లక్ష్మీనారాయణ, నరసింహారెడ్డి, చందు,నగేష్, అరవింద్ రెడ్డి మరియు మండల ముఖ్య నాయకులు గ్రామ బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు అంతకు ముందు పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని మొక్కను నాటడం జరిగింది

## అగ్రవర్ణ కుట్రలకు బలవుతున్న బీసీ పారిశ్రామిక వేత్తలు

- రాజ్యసభ సభ్యులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అద్యక్షులు ఆర్. కృష్ణయ్య



హైదరాబాద్ / నగరనిజం : అగ్రవర్ణ కుట్రలకు బీసీ పారిశ్రామిక వేత్తలు బలవుతున్నారని రాజ్యసభ సభ్యులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అద్యక్షులు ఆర్. కృష్ణయ్య ఆందోళన వ్యక్తం చేసారు. సమాజంలో బీసీల ఆర్థిక, పారిశ్రామిక రంగాల్లో జరుగుతున్న పురోగతిని సహించలేక కొందరు అగ్రవర్ణ వ్యక్తులు కుట్రలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. శనివారం ప్రెస్ క్లబ్ లో హైదరాబాద్ బిసి సంక్షేమ సంగం అధ్యక్షులు బూపేష్ సాగర్ ఆద్వర్యం లో జరిగిన మీడియా సమావేశం లో మాట్లాడుతూ తాజాగా, బీసీ పారిశ్రామికవేత్తల విజయం ఓర్చలేని విధంగా, కొందరు బీఆర్ఎస్ నేతలు, వారి అనుచరులు ఒక ఏథనాల్ పరిశ్రమపై చట్ట విరుద్ధంగా దాడికి పాల్పడ్డారు. ఇది యావత్ బీసీ వర్గాల అభివృద్ధిపై దాడిగా భావించాల్సి వస్తుందన్నారు."బీసీలు పరిశ్రమల రంగం లో అభివృద్ధి చెందుతూ, పారిశ్రామిక యజమానులుగా ఎదుగుతున్న సమయంలో, కొంతమంది అగ్రకులాలవారు ఈ మార్పును జీర్ణించుకోలేక కుట్రలకు దిగుతున్నారు. ఇది వెనుకబడిన తరగతుల ఎదుగుదలపై నిర్వహిస్తున్న మానసిక దాడి" అని ఆయన వ్యాఖ్యానించారు.ఈ దాడిలో పాల్పడిన వారిపై చట్టబద్ధంగా చర్యలు తీసుకొని, బాధిత పరిశ్రమలకు న్యాయం జరగాలనీ, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వ యంత్రాంగం పటిష్ట నిఘా విధించాలనీ డిమాండ్ చేశారు.దేశ సమగ్రాభివృద్ధికి అడ్డుగా నిలిచే సామాజిక-ఆర్థిక అసమానతలను అధిగమించేందుకు ఈ తరహా చట్టవిరుద్ధ చర్యలకు కఠినంగా ఎదురొడ్డామని బీసీ సంక్షేమ సంఘం ఆహ్వానం పలుకుతోంది అని అన్నారు. ఈ సమావేశం లో నీల వెంకటేష్, ర్యాగ రమేష్,అనంతయ్య,సి.రాజందర్,చక్రధ చెకర్ గౌడ్,జక్కుల వంశీ, నిమ్మల వీరన్న , రాజ్ కుమార్ ,తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి ఆలయాన్ని దర్శించుకున్న ఎంపీ ఈటల



మేడ్చల్ జూన్ 7 (నగర నిజం) ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని బండ మాదారం గ్రామంలో నూతనంగా నిర్మించిన పెద్దమ్మ తల్లి ఆలయాన్ని ఎంపీ ఈటల రాజేందర్ దర్శించారు పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసి ప్రజలంతా కూడా సుఖసంతోషాలతో ఉండాలని ఎల్లప్పుడూ ఆ గ్రామ ప్రజల పైన పెద్దమ్మ తల్లి దీవెనలు ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## తర్నికల్ గ్రామంలో మృతి చెందిన కుటుంబానికి అండగా నిలిచి ఆర్థిక సాయం

- ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ బృందం అందజేసిన



కల్వకుర్తి: నగర నిజం జూన్ 7 కల్వకుర్తి నియోజకవర్గ తర్నికల్ గ్రామానికి చెందిన వర్కాల కృష్ణయ్య అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. ఈ విషయాన్ని తర్నికల్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ద్వారా విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్న మృతుడి కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించడం జరిగింది. కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇవ్వడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో మాజీ మండల కో ఆప్షన్ రుక్మద్దీన్, మాజీ వార్డు సభ్యులు దేవయ్య, మాణిక్యరావు, వెంకటరత్నం, కృష్ణయ్య, గోపాల్ , ఉప్పల్ వెంకటేష్ అభిమానులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడికి రోడ్డు ప్రమాదం

- చికిత్స పొందుతూ మృతి చెందిన గొర్రెంకల యాదయ్య
- పార్థీవదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మహేశ్వరం ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి,ఆయా పార్టీల నాయకులు




కందుకూరు,జూన్ 7 (నగర నిజం) : మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని కందుకూరు మండలానికి చెందిన గొర్రెంకల యాదయ్య పలు పార్టీలలో తీగల కృష్ణారెడ్డితో వెన్నంటి ఉంటూ తెలుగుదేశం, టిఆర్ఎస్,నేడు కాంగ్రెస్ పార్టీకి సేవలు అందిస్తున్న అన్నోజిగూడ గ్రామానికి చెందిన గొర్రెంకల యాదయ్య శుక్రవారం సాయంత్రం ఆర్.సి.ఐ గెటు వద్ద రోడ్డు ప్రమాదం సంభవించింది.ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలు పాలైన ఆయనను నగరంలోని యశోద ఆసుపత్రికి చికిత్స నిమిత్తం ఆయనను కుటుంబ సభ్యులు తరలించారు.తీవ్రంగా గాయపడిన యాదయ్య చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు.ఈ విషయం తెలుసుకున్న మహేశ్వరం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి అన్నోజిగూడ గ్రామానికి చేరుకొని పార్టీ సీనియర్ నాయకుడు యాదయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నాయకులతో కలిసి నివాళు లర్పించి టన ప్రగాడ సానుభూతి తెలియజేశారు.ఈ సందర్భంగా యాదయ్య కుటుంబాన్ని పరామర్శించి నేను ఉన్నాను అంటూ ధైర్యం చెప్పారు.తీగల కృష్ణారెడ్డి మాట్లాడుతూ, ఉమ్మడి రాష్ట్రంలో తాను తెలుగుదేశంలో పని చేస్తున్నప్పుడు తెలుగుదేశం పార్టీ సభ్యత్వాన్ని తీసుకొని యాదయ్య రాజకీయ రంగ ప్రవేశం చేసినట్లు నేటికీ తన అడుగుజాడల్లో నడుచుకుంటూ ప్రజాసేవకు నిమగ్నమైన యాదయ్యని కోల్పోవడం ఎంతో బాధాకరమైన విషయమని ఆయన తెలిపారు.ఇలాంటి నాయకుని కోల్పోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు.

## అక్రమ నిర్మాణం టౌన్ ప్లానింగ్ అధికారుల ఊతం

- శివసేన్ తెలంగాణ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి ఏ సుదర్శన్



హైదరాబాద్ జూన్ 7 (నగరనిజం న్యూస్ )) ప్లానింగ్ అధికారుల అలసత్వం మూలంగా నగరం లో అక్రమ నిర్మానాలు విఛలవిదిఉగా జరుగు తున్నాయని, శివసేన్ తెలంగాణ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి ఏ సుదర్శన్ ఆరోపించారు.న్యూ నల్లకుంట బీరప్ప శివాలయం గుడి పక్కన అక్రమ నిర్మాణం టౌన్ ప్లానింగ్ అధికారులు చూసి చూడనట్టు మౌనం వహిస్తున్నారన్నారు. వెంటనే చర్యలు తీసుకోవావాలని ఆయన డిమాండ్ చేసారు. ఇది పూర్తిగా అక్రమ నిర్మాణం నుంచి డబ్బులు తీసుకుంటూ అవినీతికి అక్రమాలకు పాల్పడ్డారు అక్రమ నిర్మాణదారుడికి పూర్తిగా సహకరిస్తున్నారు నల్లకుంట బీరప్ప స్వామి టెంపుల్ పక్కన ప్రభుత్వం నుంచి జీతం తీసుకుంటూ అక్రమార్కులకు సపోర్ట్ చేస్తున్న సర్కిల్ 16 అంబర్పేట్ టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయన డిమాండ్ చేసారు.శివసేన పార్టీ పరంగా డిమాండ్ చేస్తున్నాం

## భారతీయ జనతా పార్టీ ముఖ్య నాయకుల సమావేశం



చౌటుప్పల్ జూన్ 7 (నగర నిజం) : భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపాలిటీ అధ్యక్షురాలు కడారి కల్పన ఆధ్వర్యంలో చౌటుప్పల్ మున్సిపల్ పరిధి లో గల లింగోజిగూడెంలోని శ్రీ చీకోటి విజయలక్ష్మి గార్డెన్ లో వికసిత భారత్, అమృతకాలం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పరిపాలన 11 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా చౌటుప్పల మున్సిపాలిటీ కార్యాశాల నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు దర్శనం వేణు కుమార్ హాజరై మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి ఎన్నో సంస్కరణలు ప్రవేశపెట్టి బడుగు బలహీన వర్గాలకు ఆషా జ్యోతిగా మారారు అన్నారు. అధ్యక్షురాలు మాట్లాడుతూ పహల్గాం లో ఉగ్రవాదులు అభం శుభం తెలియని అమాయకులను బలిగొన్న సందర్భంగా భారత ప్రభుత్వం ఆపరేషన్ సింధూర్ చేపట్టి పాకిస్తాన్ ఉగ్రవాదులను అంతం చేసి భారత మహిళల సింధూరానికి రక్షణగా నిలబడ్డ మన జవానులకు వందనాలు సమర్పిస్తున్నాము అని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు రమణ గోని శంకర్ ,కంచర్ల గోవర్ధన్ రెడ్డి, చినుకని మల్లేశం, ఆలే చిరంజీవి, పోలోజు శ్రీధర్ బాబు, కట్ట కృష్ణ, వనం ధనంజయ, తడక సురేఖ, నల్ల అంజయ్య, అమృతం దశరథ, గోషిక పురుషోత్తం, కడారి ఐలయ్య, తోకల సాయికుమార్, బుడ్డ సురేష్, గోషిక నీరజ , పాలెం అశోక్ గౌడ్, నల్ల శివప్రసాద్, గుండెబోయిన వేణు, వంగాల రమాకాంత్, ఊదరి రంగయ్య, గోపన్న గోని లింగస్వామి, ఒరగంటి భాను ప్రకాష్, ఎడ్ల మహేశ్వర్ రెడ్డి, ఎర్రగోని మల్లేశం ,బంగారు రమేష్ , జట్ట కృష్ణవేణి, కోయడ శ్యామల, ఎడ్ల జగన్ ,బూత్ అధ్యక్షులు బాతరాజు ప్రవీన్ ,ఇటికాల దామోదర్ రెడ్డి, కానుగు శేఖర్, బోల్ల మౌని శ్రీశైలం, హరికృష్ణ, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## పేద వధువు వివాహానికి వెస్సో సహాయం

విజయవాడ జూన్ 7 (నగరనిజం న్యూస్ ) నడిపల్లి సత్యనారాయణ(40) విజయవాడ అజిత్ సింగ్ నగర్‌లోని ఆంధ్రప్రభ కాలనీలో ఒక అపార్ట్‌మెంట్లో వాచ్‌మాన్‌గా పని చేస్తూ, తన భార్య మరియు ఇద్దరు కుమార్తెలతో ఒకే గదిలో నివాసం ఉంటున్నారు. అంతేకాక, కుటుంబాన్ని పోషించుకునేందుకు ఆయన సమీపంలోని ఒక ప్రింటింగ్ ప్రెస్‌లో కూడా పనిచేస్తున్నారు.అయినప్పటికీ, వారి ఆదాయం కుటుంబ నిత్యావసరాలు తీర్చుకోడానికి కూడా సరిపోవడం లేదు. ఇటువంటి ఆర్థిక ఇబ్బందుల మధ్య, అతని పెద్ద కుమార్తె చి. నాగసాయి సిరి లక్ష్మి వివాహం జూన్ నెల 4వ తారీఖున మచిలీపట్నం లోని వధువు మేనమామ ఇంట్లో నిర్వహించడానికి నిశ్చయమైంది. ఈ నేపథ్యంలో, వివాహ ఖర్చులకు ఆర్థిక సహాయం కోరుతూ, స్థానిక నాయకుల ద్వారా సత్యనారాయణ వెస్సో ట్రస్ట్ ను ఆశ్రయించారు. గౌరవ దాతల సహకారంతో వెస్సో ట్రస్టీలు వధువు తల్లి పావని కి 53,900/- రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా వెస్సో ట్రస్టు సంస్థాపక అధ్యక్షులు బంగారు తాతారావు మాట్లాడుతూ కుమార్తె వివాహం చేయడానికి ఆర్థిక ఇబ్బందులు పడుతున్న సత్యనారాయణ గారికి తగు సహాయం చేసి వధువును ఆశీర్వదించిన గౌరవ దాతలకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.

## సిపిఎం పార్టీ జిల్లా రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చెయ్యండి

- బూర్గు కృష్ణారెడ్డి సిపిఎంజిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు




చౌటుప్పల్ జూన్ 7 (నగర నిజం) : యాదగిరిగుట్టలో జరిగే సిపిఎం పార్టీ జిల్లా రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చెయ్యాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. చౌటుప్పల్ లో నిర్వహించిన మండల కమిటీ సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా కమిటీ సభ్యులు రాగిరి కిష్టయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి మాట్లాడుతూ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వర్గం మండల కమిటీ సభ్యులు ప్రజా సంఘాల జిల్లా ఆఫీస్ బేరర్ శాఖ కార్యదర్శులను యాదగిరిగుట్ట లో జరిగే సిపిఎం జిల్లా క్లాసులను జయప్రదం చేయాలని కోరారు. పార్టీని బలోపేతం చేసే దిశగా కార్యకర్తలను నిర్మాణపరంగా తయారు చేసే లక్ష్యంతో నిర్వహిస్తున్న జిల్లా క్లాసులను జయప్రదం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, మండల కమిటీ సభ్యుల శీరిక సంజీవరెడ్డి, పొట్ట శీను,అంతటి అశోక్,బోధాస్ వెంకటేష్,కొండే శ్రీశైలం, బోయ యాదయ్య, కొంతం సుశీల,చెరుకు లక్ష్మమ్మ, మీసాల శీను తదితరులు పాల్గొన్నరు.

## తెలంగాణలో తమ తొలి ప్రీమియం కిడ్స్ ఎథ్నిక్ వేర్ బ్రాండ్, స్టోర్ ప్రారంభం



హైదరాబాద్, జూన్ 7, (నగరనిజం న్యూస్ ) పిల్లల కోసం రాజసంగా, సంప్రదాయంతో కూడిన డిజైన్‌లను అందించే పి ఎస్ కో బ్రాండ్, తమ తొలి తెలంగాణ స్టోర్‌ను హైదరాబాద్,బంజారా హిల్స్‌లోని జివికె మాల్‌లో ప్రారంభించింది.పూజా బిహాని కనోరియా (ఎండీఐ గురుగావ్ నుండి మేనేజ్‌మెంట్ గ్రాడ్యుయేట్) మరియు సలౌని గుప్తా బిహాని (నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ నిఫ్ట్ అలుమ్నా) కలిసి ప్రారంభించిన ఈ బ్రాండ్ ఇప్పుడు దేశవ్యాప్తంగా గుర్తింపు పొందింది. సలౌని గుప్తా హైదరాబాదీ కానీ పెళ్లి తర్వాత కోల్కతాకు మకాం మార్చుకుందిపి ఎస్ కో బ్రాండ్‌ను అంబానీలు, పిరమళ్లు, అదానీలు, జీవీకే కుటుంబాలు, బాలీవుడ్ ప్రముఖులు షాహిద్ కపూర్, అనుష్క శర్మ, క్రికెట్ స్టార్స్ జస్ప్రీత్ బుమ్రా, గౌతమ్ గంభీర్, ఉమేష్ యాదవ్ వంటి సెలబ్రిటీ పిల్లలు ధరించారు. ఇంగ్లాండ్ మాజీ ప్రధాని బోరిస్ జాన్సన్ కుటుంబం కూడా ఈ బ్రాండ్‌ను మెచ్చుకుంది.ఈ స్టోర్‌ను రాపిడ్ కార్ప్ అనే మాస్టర్ ఫ్రాంచైజీ ద్వారా తెరిచారు హైదరాబాద్‌లో ఈ ఫ్రాంచైజీని తల్లి కుమార్తె జోడీ అయిన శ్రీమతి లతా అగర్వాల్ మరియు శ్రీమతి అక్షిత నహార్ నడుపుతున్నారు.ప్రారంభోత్సవ కార్యక్రమానికి గ్రాన్యూల్స్ ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీమతి ప్రియాంక చిగురుపాటి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఆమె ఈ సందర్భంగా మాట్లాడుతూ,"పిల్లల డ్రెస్సింగ్‌లో కట్, ఫిట్, కంఫర్ట్, వ్యక్తిగత స్టైల్ ముఖ్యమైనవి. పి ఎస్ కో ఈ అంశాలను బాగా అర్థం చేసుకుని అందిస్తోంది. నేను తల్లిని కాబోతున్నాను. ఈ బ్రాండ్‌ను దగ్గరగా గమనిస్తున్నాను" అని పేర్కొన్నారు.ఫ్రాంచైజీ అక్షిత నహార్ మాట్లాడుతూ,"నేను ఇంటీరియర్ డిజైనింగ్‌లో ఉన్నప్పటికీ, హైదరాబాద్‌లో పిల్లల కోసం మంచి ఎథ్నిక్ వేర్ స్టోర్ (పిల్ల ల కోసం సాంప్రదాయ దుస్తులకు) లేదు అని గమనించాను. అందుకే ఈ విభాగంలోకి రావాలని నిశ్చయించుకున్నాను," అని చెప్పారు.సంస్థాపకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ"మేము హైదరాబాద్‌లో నిర్వహించిన ఎగ్జిబిషన్‌లలో దేశంలోని ఏ నగరంలోనూ లేని స్పందన కనిపించింది. ఇక్కడ మంచి ప్రీమియం కిడ్స్ వేర్ కోసం డిమాండ్ ఉంది. అందుకే మొదటి స్టోర్‌ను ఇక్కడే ప్రారంభించాలనుకున్నాం," అని తెలిపారు.

నగరనిజం
www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక



# ఘనంగా మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి జన్మదిన వేడుకలు

- **జన్మదిన శుభకాంక్షలు తెలియజేసిన నియోజకవర్గ బీఆర్ఎస్ శ్రేణులు**





నగర నిజం తాండూర్ ప్రతినిధి జూన్ 7:::: వికారాబాద్ జిల్లా తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆయన నివాసంలో నియోజకవర్గ బీఆర్ఎస్ శ్రేణులు , అభిమానులు, శ్రేయోభిలాషులు మధ్యనకేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పూలమాలలు, శాలువాలతో నాయకులు సన్మానం చేశారు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు . అదేవిధంగా రోహిత్ అన్న అభిమానులు..తాండూర్ జిల్లా ఆస్పత్రిలో, మాతా శిశు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారికి పండ్ల పంపిణి చేశారు. పలువురు నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్వీ, రోహితన్న యువసేన సభ్యులు తాండూర్ పట్టణంలోని శివాజీ చౌక్ లో రక్తందానం చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజుగౌడ్, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కోట్రిక విజయలక్ష్మీ వెంకటయ్య, పట్టణ అధ్యక్షులు అప్పు(నయూం), పట్లోళ్ల నర్సింలు, శ్రీనివాస్ చారి, నరేందర్ గౌడ్, విజయ్ కుమార్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, మండలాల అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, నర్సిరెడ్డి. కోహీర్ శ్రీనివాస్, దేవాలయాల మాజీ చైర్మన్లు కుంచెం మురళీధర్, తర్లపల్లి భాను, యువ నాయకులు ఈర్షాద్, కోట్రిక శ్రీకాంత్, జావిద్, సందీప్ రెడ్డి, ఎర్రం శ్రీధర్, చంటి యాదవ్, శకుంతల, మాజీ సర్పంచ్ రాజప్ప గౌడ్, రాంలింగారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ తుప్పుడు శేఖర్, చంద్రశేఖర్ రెడ్డి, తాండూరు మాజీ కౌన్సిలర్లు మంకాల రాఘవేందర్, ఆసిఫ్, బషీరాబాద్, యాలాల, పెద్దేముల్ మండలాలకు చెందిన నాయకులు. కార్యకర్తలు భారీగా తరలివచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# మల్కాపూర్‌లో..మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన అధ్యక్షులు ఆర్సి గౌడ్



నగరనిజం తాండూర్ ప్రతినిధి జూన్ 7:వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన "వాగ్మోడే సుమన్ " ప్రమాదవశాత్తు రైల్వే ప్రమాదంలో మృతి చెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న తాండూర్ మండల బీఆర్ఎస్ పార్టీ బీసి సెల్ అధ్యక్షులు ఆర్సి గౌడ్ తాండూర్ ప్రభుత్వ ఆస్పత్రికి చేరుకొని.. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.అనంతరం సుమన్ " అంత్యక్రియలకు ఆర్థిక సహాయంగా రూ.5000 లు అందజేశారు.ఈ కార్యక్రమంలో మల్కాపూర్ గ్రామ ఘని కార్మిక సంఘం అధ్యక్షులు ఎస్.పండరి, గ్రామ పెద్దలు , యువ నాయకులు , ఆర్సీ గౌడ్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మీర్పేట్ కార్పొరేషన్ 2 అధ్యక్షులు తులసి ముకేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మండల కార్యశాల కార్యక్రమం



మీర్పేట్ జూన్ 7 (నగరనిజం) బీజేపీ జాతీయ రాష్ట్ర పార్టీ, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్ సూచనల మేరకు వికసిత్ భారత్, అమృత కాలం, సేవ, సుపరిపాలన, పెదాల సంక్షేమానికి 11 సంవత్సరాల ప్రధాని మోదీ నాయకత్వంలో బిజెపి కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన అద్భుతమైన పథకాలను ప్రజలకు చేరవేయాల్సిన బాధ్యత గురించి మరియు 30 రోజుల కార్యచరణ గురించి చర్చించడానికి మీర్పేట్ కార్పొరేషన్ 2 అధ్యక్షులు తులసి ముకేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మండల కార్యశాల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి అర్జున్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ సోమేశ్వర్, జిల్లా అధికార ప్రతినిధి మద్ది రాజశేఖర్ రెడ్డి , సీనియర్ నాయకులు సత్తయ్య, కాసిరెడ్డి వేంకటేశ్వర రెడ్డి, కాశీరాం, జగన్ ముదిరాజ్, గోపీనాథ్, అమరేందర్ రెడ్డి, రమేష్ ముదిరాజ్, వేణుగోపాల్ రెడ్డి,దామోదర్ రెడ్డి, సుధాకర్ నేత, మల్లేష్, రంగా రెడ్డి, మల్లికార్జున్, సిద్దాల శ్రీనివాస్, సుభాష్ గౌడ్, రాజు చారి,శ్రీనివాస్ నాయక్,రవీంద్ర, సురేష్,ఆనంద్,నిఖిల్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఓఈసిడి సదస్సు నుంచి డైరెక్టర్ కేశవులను తొలగించాలి

- **గిరిజన జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ ధారావత్ డాక్టర్ రాజేష్ నాయక్**



హైద్రబాద్ జూన్ 7 (నగరనిజం న్యూస్) గత 10 ఏళ్లు గా తెలంగాణ సీడ్ సర్టిఫికేషన్ అథారిటీ ఎండిగా కొనసాగిన డాక్టర్ కేశవులు అక్రమాలు, అవకతవకలపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని గిరిజన జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ ధారావత్ డాక్టర్ రాజేష్ నాయక్ డిమాండ్ చేశారు. ఈనెల 9 నుంచి 13 వరకు జరిగే ఓఈసీడి అంతర్జాతీయ సదస్సు నుండి సైతం ఇతనిని తొలగించాలని ఆయన కోరారు. శనివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ యూనివర్సిటీలో ప్రొఫెసర్ గా పని చేస్తున్న కేశవులు నిబంధనలకు విరుద్ధంగా జీవోలు తెచ్చుకొని డిప్యూటేషన్ పై పదేళ్లుగా ఓఈసిడి( ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కోపరేషన్ అండ్ డెవలప్మెంట్) డైరెక్టర్ గా, సీడ్ కంపెనీ ఎండిగా కొనసాగుతున్నాడని తెలిపారు. గత ప్రభుత్వంలోని మంత్రులు పోచారం శ్రీనివాస్, నిరంజన్ రెడ్డి లకు లక్షలలో డబ్బులు ముట్ట చెప్పి ఈ పదవుల్లో కొనసాగినట్లుఆయన ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇతని లీలలు తెలిసిన ముఖ్యమంత్రి, సీడ్ కంపెనీ ఎండి పదవిని తొలగించి నప్పటికి, ఓఈసిడి డైరెక్టర్ గా మాత్రం కొనసాగుతూనే ఉన్నట్లు తెలిపారు. ఈ సంస్థ సదస్సులు పేరిట దాదాపు 20 దేశాలు తిరిగి ప్రజల సొమ్మును దుర్వినియోగం చేశాడని ఆరోపించారు. కనుక ఇతని అవినీతిపై వ్యవసాయ యూనివర్సిటీ విసి, వ్యవసాయ మంత్రి, ప్రిన్సిపల్ సెక్రటరీ, సీడ్ కార్పొరేషన్ చైర్మన్ లను కలిసినట్లు తెలిపారు. ఈ శాఖ ఆఫీసు నుండి తన ఇంటి ఉద్యోగులకు జీతాలు సైతం చెల్లిస్తున్నట్లు తమ వద్ద ఆధారాలున్నాయన్నారు. కనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ ఘటనపై ప్రత్యేక దృష్టి సారించి విచారణ జరపాలని కోరారు.

# వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన వున్నం బ్రహ్మయ్య





**ఖమ్మం: జూన్ 7,( నగర నిజం ప్రతినిధి ):నేలకొండపల్లి మండలం సదాశివపురం గ్రామానికి చెందిన దుంపల శౌరి - విజయరాణి దంపతుల కుమారుడు విజయ కృష్ణ వెడ్స్ రేణుక ల వివాహ వేడుక నేలకొండపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు జరిగింది. ఈ కార్యక్రమానికిబిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వున్నం బ్రహ్మయ్య హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు.**

# మీ పిల్లలను పాఠశాలలో చేర్పించండి వారి ఉజ్వల భవిష్యత్కు బాటలు వేయండి

- **24వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళి**






ఖమ్మం: జూన్ 7, ( నగరనిజంబ్యూరో) :ఖమ్మం : తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం పొ? జయశంకర్ బడిబాట అనే పేరుతో ఎంతో ప్రతిష్టాత్మక చేపట్టిన కార్యక్రమంలో భాగంగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి , ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం చే ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల (జి.పి.యస్) – కూచవల్లాల్ , ఖమ్మం అర్బన్ , ఖమ్మం జిల్లాలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 24వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళి హాజరై మాట్లాడారు . నాణ్యమైన విద్యకు , సంపూర్ణ వికాసానికి నిలయాలు మన ప్రభుత్వ విద్యాలయాలు అని 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలో ఆడ్మిషన్లు ప్రారంభమైనవి అని ఇంగ్లీష్ మీడియం విద్యాబోధన కూడా ఉంటుందని డివిజన్ లో ఉన్న ప్రజలకు , పిల్లల తల్లిదండ్రులకు తెలియజేశారు . అనుభవజ్ఞులైన క్వాలిఫైడ్ టీచర్లచే విద్యాబోధన , విశాలమైన తరగతి గదులలో విద్యాబోధన , ఆటలు , పాటలు , సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యా బోధన , వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ , ఉదయం రాగిజావతో అల్పాహారం , ఉచిత మధ్యాహ్న భోజన పథకం అమలు , రాష్ట్ర ప్రభుత్వం వారిచే మౌళిక వసతుల కల్పన , ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ ,2 జతల యూనిఫామ్స్ , దాతలచే విద్యార్థులందరికీ నోటుపుస్తకాల పంపిణీ వంటి సదా అవకాశాలు ఉంటాయి కాబట్టి మీ పిల్లలను బడిలో చేర్పించండి వారి ఉజ్వల భవిష్యత్కు బాటలు వేయండి అని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో హెచ్ఎం కట్ట వెంకటేశ్వర్లు , స్కూల్ టీచర్స్ డి పద్మాలత కే సీత కే రాంబాబు బి సుకన్య అంగన్వాడీ టీచర్స్ విజయ్ లక్ష్మి సృజన జానకి ఏఎన్ఎం నాగమణి , డ్వాక్రా గ్రూప్ లీడర్ ఉమా తదితరులు పాల్గొన్నారు .

# ఖమ్మం టూ టౌన్ మండల కార్యవర్గ సమావేశం







ఖమ్మం: జూన్ 7, ( నగర నిజం బ్యూరో ) :ఖమ్మం : భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరికోటేశ్వరరావు ఆదేశానుసారం ఖమ్మం రెండవ పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ధనియాకులవెంకటనారాయణయాదవ్ అధ్యక్షతన ఖమ్మం టూటౌన్ మండల కార్యవర్గ సమావేశంలో నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం కార్పొరేషన్ 7వ డివిజన్ కార్పొరేటర్ దొంగలసత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్రమోడీ 11 సంవత్సరాల పాలనలో అభివృద్ధి చెందిన భారతదేశంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవిస్తున్నారని , ఎన్డీఏ ప్రభుత్వంలో మనందరం పనిచేయటం చాలా సంతోషంగా ఉందన్నారు . టూ టౌన్ కమిటీ మొదటి కార్యవర్గ సమావేశంలో ఖమ్మం టూ టౌన్ లో ప్రజా సమస్యలపై ఏకపక్ష నిర్ణయంతో పరిష్కారం దిశగా , పార్టీ అభివృద్ధి దిశగా , కార్పొరేషన్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా, టూ టౌన్ పదాధికారులు నిర్ణయించుకోవడం జరిగింది . ఈ కార్యక్రమంలో మందడపు సుబ్బారావు , అల్లిక అంజయ్య , కన్నెకంటి కృష్ణ చారి , రుద్ర గాని మాధవ్ , అప్పారావు , ఈశ్వర ప్రగడ రామారావు , దాసరి మధు , జ్యోతుల యుగంధర్ , శ్రీనివాసరెడ్డి , పువ్వాడ నాగేందర్ , బుక్య వెంకట్ , దాసరి వీరభద్రం శ్రీలత రజిని రెడ్డి ఉపేంద్రమ్మ తోడుపునూరి రవీందర్ , మహేంద్ర సింగ్ పోలింగ్ బూత్ అధ్యక్షులు , టూ టౌన్ పదాధికారులు శక్తి కేంద్ర ఇన్చార్జిలు నాయకులు , కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .

# నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరైన మద్దులపల్లీ ఎ.ఎం.సి చైర్మన్ బైరు హరినాథ్ బాబు



ఖమ్మం: జూన్ 7, ( నగర నిజం బ్యూరో) : ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి గ్రామంలో మారెమ్మ తల్లి గుడి చైర్మన్ తిప్పారెడ్డి వీరారెడ్డి నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి మద్దులపల్లీ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు మరియు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ హాజరై,శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ సందర్భంగా వారితో పాటు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు కందుకూరు. వెంకటనారాయణ, తమ్మినేని.నవీన్,వెంకటనారాయణ,ఏనుగు.మహేష్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# హిమాయత్‌నగర్ టీటీడీ ఆలయంలో ముగిసిన వార్షిక బ్రహ్మోత్సవాలు

హైదరాబాద్, జూన్ 7:(నగరనిజం న్యూస్) : కలియుగ దైవం వేంకటేశ్వరుడి 20వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు శనివారం ఘనంగా ముగిశాయి.వల్లకి ఉత్సవంతో పాటు మహాపూర్ణాహుతి, చక్రస్నానం వైభవంగా జరిగింది.తొలగించడానికి పరిపూర్ణుడైన పరమాత్ముడిని ప్రార్థించి భక్తులందరిపై ఆశీస్సులు ఇవ్వాలని ఈ సందర్భంగా భక్తులు కోరుకున్నారు. ఈ నెల 3వ తేదీన ప్రారంభమైన ఈ వార్షిక బ్రహ్మోత్సవాల్లో వందలాది మంది భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.హిమాయత్నగర్లోని లిబర్టీ వద్ద గల తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వామి అమ్మవార్లకుపుష్కరిణిలో స్నానం చేయించి మంత్రోచ్చరణలు, భజనతో పాటు ధ్వజావరోహణ కార్యక్రమంతో బ్రహ్మోత్సవాల ముగింపు జరిగింది.

# తల సేమియా వ్యాధితో బాధపడుతున్న 6 నెలల చిన్నారి అజాన్‌కు రక్తదానం

- **యువశక్తి ఫౌండేషన్ ఫౌండర్ కాగితాల మధు**



హైదరాబాద్, నగర నిజం, జూన్ 7: ఎటువంటి అపోహాలు పెట్టుకోకుండా రక్తదానం చేయడానికి యువత ముందుకు రావాలి. యువ శక్తి ఫౌండేషన్ అధ్యక్షులు కాగితాల మధుశరీరంలో రక్తం ఉత్పత్తి కాక పోవడం వల్ల 15 రోజులకు ఒకసారి రక్తం ఎక్కించాల్సిన దీనమైన పరిస్థితిపెబ్బేరు మండలానికి చెందిన సమీర్ వనపర్తి జిల్లా బ్లడ్ బ్యాంకుల్లో బ్లడ్ దొరకక పోవడంతో యువశక్తి ఫౌండేషన్ ని ఆశ్రయించడం జరిగింది చిన్నారికి 15 రోజులకు ఒకసారి ఫౌండేషన్ ద్వారా రక్తం అందిస్తామని కుటుంబానికి భరోసా ఇచ్చిన యువశక్తి ఫౌండేషన్ ఫౌండర్ కాగితాల మధు ,ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సహోదరులందరికీ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన ప్రజల పక్షాన నిలబడే నాయకుడు మెకానిక్ శ్రీను





**వనపర్తి జిల్లా: నగర నిజం జూన్ 7 వనపర్తి పట్టణ, 22 వవార్డు నాయకుడు మెకానిక్ శ్రీను శనివారం నాడు బక్రీద్ పండుగ సందర్భంగా తన కార్యాలయంలో ముస్లిం పెద్దలను,వివిధ రాజకీయ పార్టీల ముస్లిం నాయకులను,పట్టణ, 22 వ వార్డు ముస్లిం ప్రజలను కలిసి వారికి అలాయి బలాయి ఇచ్చి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.అయన మాట్లాడుతూ విశ్వాసం,నమ్మకం,పరోపకారానికి ప్రతీక బక్రీద్ పండుగ అని అన్నారు.ప్రజలు ఈర్ష ద్వేషం అసూయ విడిచిపెట్టి సుఖ సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాఅన్నారు . ఇట్టి కార్యక్రమంలో సాజిద్ అలీఖాన్,సత్తార్, మహమూద్, వజిత్ అలీ, ఇమ్రాన్అలీ ఖాన్, ఆమెర్ అలీఖాన్, జబ్బార్, ఖాన్,ఆరిఫ్, అలీఖాన్,తౌఫిక్ , శ్రీనున్న బృందం ,తదితరులు పాల్గొన్నారు.**

# కేటి దొడ్డి మండలంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన గ్రామ పెద్దలు



గద్వాల జిల్లా: నగర నిజం జూన్ 7 (ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు ) జోగులాంబ గద్వాల్ జిల్లా కేటి దొడ్డి మండల పరిధిలోని కొండాపురం గ్రామంలో ఏరువాక పౌర్ణమి మారెమ్మ అవ్వ జాతర ఉత్సవాల సందర్భంగా గ్రామంలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు ఈ సందర్భంగా శనివారం నాడు కొండాపురం గ్రామ క్రికెట్ మైదానంలో గ్రామ పెద్దలు టాస్ వేసి క్రికెట్ ప్రారంభించారు అనంతరం గ్రామ పెద్దలు మాట్లాడుతూ : ఆట పోటీలో గెలుపు ఓటములు సహజమని అందరూ స్నేహపూర్వకంగా కలిసికట్టుగా ఆడాలని ఎవరు కూడా గొడవలకు వెళ్లకుండా గా ఈ టోర్నమెంట్ విజయవంతం చేయాలని గ్రామ పెద్దలు కోరారు ఈ యొక్క క్రికెట్ టోర్నమెంట్ కి బహుమతులు దాతలు : మొదటి బహుమతి దాత (ఎల్ భీమ్ రెడ్డి 5016 రెండవ బహుమతి దాత :( కొమ్ము పాపిరెడ్డి 3016) టీమ్స్,జెర్సీ దాతలునారం మహంది రెడ్డి మాజీ సర్పంచ్ లింగమ్మ మురళి కనిగేరి సుధాకర్ కనిగేరి యుగంధర్ (బుల్లెట్)వాగుల చిన్న రంగారెడ్డిసిల్ద్ దాతలుమూడుగంట్ల నారాయణ రెడ్డి మరియు కనిగేరి రవి ఫర్టిలైజర్ ఈ యొక్క క్రికెట్ టోర్నమెంట్ కి సహకరించారు..

# ఎస్ఎస్ డాన్స్ అండ్ ఫిట్‌నెస్ స్టూడియో, తాండూర్

- జయహెూ భారత్ రాష్ట్ర స్థాయి పోటీలు అవార్డులు, ఛాంపియన్ ట్రోఫీ ప్రధానం..
- బుయ్యని శ్రీనివాస రెడ్డి ఆర్బిఓఎల్ సీఈఓ




నగర నిజం తాండూర్ ప్రతినిధి జూన్ 7 ::::వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణానికి చెందిన ఎస్ఎస్ డాన్స్ అండ్ ఫిట్‌నెస్ స్టూడియో నిర్వహించిన జయహెూ భారత్ రాష్ట్ర స్థాయి పోటీలలో గెలుపొందిన వారికి అవార్డులు, ఛాంపియన్ ట్రోఫీ బహుమతి ప్రధానం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్బిఓఎల్ సీఈవో, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుయ్యని శ్రీనివాస్ రెడ్డి హాజరైనారు.

**● ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...**

యువతలోని కళా ప్రతిభను ప్రోత్సహించే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో విజేతలైన వారికి బహుమతులు మరియు ఛాంపియన్ ట్రోఫీలు అందజేశారు.ఇలాంటి ప్రతిభావంతులను గుర్తించి ప్రోత్సహించే కార్యక్రమాలు మరిన్ని జరగాలని ఆశిస్తూ, నిర్వాహకులకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మోహన్నగారి రాజు దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, జూన్, 7,(నగర నిజం): గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోహన్న గారి రాజు పూజిత దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా శనివారం వారి స్వగృహంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సారిక శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, ఆధ్వర్యంలో మోహన్నగారి రాజు పూజిత దంపతులకు శాలువాతో సత్కరించి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఊడేం సారిక శ్రీనివాస్ రెడ్డి పాల్గొని మోహన్నగారి రాజుకు మంచి రాజకీయ భవిష్యత్తు ఉందని, రాజకీయ వ్యాపార రంగంలో రాణిస్తూ సమాజ సేవలో తన వంతు పాత్ర పోషిస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్న మోహన్న గారి రాజు పూజిత దంపతులకు ముక్కోటి దేవతల అనుగ్రహం కలకాలం ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ నంగునూరి సత్యనారాయణ, కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ , కప్ప భాస్కర్ ,అరుణ్,వాసవి క్లబ్ సభ్యులు గంగిశెట్టి వెంకటేశం, సిద్ది నవీన్, సిరిపురం సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# తాండూర్‌లో ..ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు



- **ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన**
- **ప్రభుత్వ చీఫ్ పట్నం మహేందర్ రెడ్డి**
- **ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**
- **మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి**

నగర నిజం తాండూర్ ప్రతినిధి జూన్ 7: వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలో బక్రీద్ పండుగ వేడుకలు చెన్ గెస్ పూర్ సమీపంలో గల ఈద్గాలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బక్రీద్ పండుగ భక్తి, త్యాగం, కరుణ, విశ్వాసం అనే గొప్ప గుణాలను ప్రజల్లో పెంపొందిస్తుందని చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి అన్నారు. శనివారం తాండూరు పట్టణంలోని ఖాంజపూర్, చెన్ గేష్ పూర్ రోడ్డు సమీపంలో గల ఈద్గాలో జరిగిన బక్రీద్ పండుగ ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. తరలివచ్చిన ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ సంధర్భంగా ముస్లిం మత పెద్దలకు, ముస్లిం సోదరులకు ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ అంటూ.. బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# నూతన వధూవరులకు పుస్తె మట్టెలు అందించిన మెతుకు నరసింహులు మంగమ్మా



**గజ్వేల్ ప్రజ్ఞాపూర్, జూన్,7,(నగరనిజం): జూపల్లి సాయిబాబు కల్పన వివాహానికి నూతన వధూవరులకు పుస్తె మట్టలు అందించిన హనుమాన్ టెంట్ హౌస్ ప్రజ్ఞాపూర్ మెతుకు మంగమ్మ నర్సింహులు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.**

# వనస్థలిపురంలో ఘనంగా టైం4 టీ స్టాల్ ప్రారంభం




వనస్థలిపురం,నగర నిజం(జూన్ 7):వనస్థలిపురం సుష్మ థియేటర్ చౌరస్తా విజయవాడ జాతీయ రహదారి ప్రగ్మా హాస్పిటల్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన టైం ఫోర్ టీ స్టాల్ స్టాల్ ను శనివారం బి.ఎన్ రెడ్డి నగర్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్ ముఖ్య అతిధిగా విచ్చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వనస్థలి పురం పరిసర ప్రాంతాల కాలనీ వాసులకు అతి చెరవలో ఉండే విధంగా టైం ఫోర్ టీ స్టాల్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కస్టమర్లు మంచి నాణ్యమైన టీ మరియు స్నాక్స్ అందించి వారి మన్నలను పొంది దిన దిన అభివృద్ధి చెంది మరిన్ని ఏర్పాటు చేయాలని అకాక్షించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు శ్రీకర్, రవి శంకర్, శివాజీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కొండోజు శ్రీనివాస చారి, కూరెళ్ల వేములయ్య గౌడ్, దేరంగుల కృష్ణ, మరియు భరత్, తేజ తదితరులు పాల్గొన్నారు.

# హయత్ నగర్ ,కుంట్లూరు ,కొలను శివారెడ్డి నగర్‌లో 'చైల్డ్ మేట్ ప్లే స్కూల్' ఘనంగా ప్రారంభం





హయత్ నగర్, జూన్ 7 (నగర నిజం) :హయత్ నగర్ ,కుంట్లూరు కొలను శివారెడ్డి నగర్ మెయిన్ రోడ్డుపై 'చైల్డ్ మేట్ ప్లే స్కూల్'ను శనివారం నాడు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, బీజేపీ రాష్ట్ర నాయకులు సామ రంగారెడ్డి ,హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్ళెం నవజీవన్ రెడ్డి, మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి,బియన్‌రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ లచ్చి రెడ్డి, తదితరులు హాజరయ్యారు. కార్యక్రమాన్ని వారు రిబ్బన్ కట్ చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం స్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక హాలులో సభా కార్యక్రమం నిర్వహించారు. చిన్న పిల్లలతో మ్యాజిక్ షో నిర్వహించారు.ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ, "ప్రపంచం వేగంగా మారుతోంది. టెక్నాలజీతో పాటు జీవన విధానాలు, అభ్యాస పద్ధతులు కొత్త రూపు దాల్చుతున్నాయి. అలాంటి పరిస్థితుల్లో పిల్లలకు చిన్ననాటి నుంచే నూతన విద్యా విధానాన్ని అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ స్కూల్ అభినందనీయమైనది. పిల్లల్లో ధైర్యం, చొరవ, స్వయంసిద్ధత వంటి విలువలు పెంపొందేలా ఈ తరహా స్కూల్లు దోహదపడతాయి" అని పేర్కొన్నారు.హయత్ నగర్ కార్పొరేటర్ కళ్ళెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ, "ఇలాంటి ప్లే స్కూల్లు మన సమాజానికి, భవిష్యత్ తరాలకు అవసరం. ఇది కేవలం విద్యకు మాత్రమే కాదు, వ్యక్తిత్వ వికాసానికి కూడా దోహదం చేస్తుంది" అని అభిప్రాయపడ్డారు.స్కూల్ నిర్వాహకుడు ప్రవీణ్ మాట్లాడుతూ, "ఇది మా మూడో బ్రాంచ్. మొదటి బ్రాంచ్ చిట్యాలలో, రెండవది నారపల్లి ప్రాంతంలో నడుస్తోంది. ఇప్పుడు కుంట్లూరు ప్రాంతంలోనూ మా సేవలు అందించడంలో ఎంతో సంతోషంగా ఉంది. మా స్కూల్లో డే కేర్, ప్లే గ్రూప్, నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ తరగతులుండటంతో పాటు, ఏసీ క్లాస్‌రూమ్‌లు, డిజిటల్ క్లాసులు, సీసీ కెమెరా పర్యవేక్షణ, ట్రాన్స్‌పోర్ట్ వంటి ఆధునిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి" అని తెలిపారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు, శ్రేయోభిలాషులు, తల్లిదండ్రులు హాజరై కొత్తగా ప్రారంభమైన స్కూల్‌ను చూసి అభినందనలు తెలిపారు. చివరిగా వచ్చిన అతిథులకు నిర్వాహకులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.







# కర్మన్ ఘాట్ ధ్యానాంజనేయ దేవాలయ కమిటీ చైర్మన్‌గా ఈదులకంటి సత్యనారాయణ రెడ్డి




కర్మన్ ఘాట్ / నగరనిజం: పురాతన చరిత్ర కలిగిన కర్మన్ ఘాట్ ధ్యానాంజనేయ దేవాలయ నూతన కమిటీ చైర్మన్ గా ఈదులకంటి సత్యనారాయణ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం ధ్యానాంజనేయ దేవాలయంలో జరిగిన ఆలయ కమిటీ సమావేశంలో రంగారెడ్డి జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్, ఆలయ ఈవో లావణ్య సమక్షంలో ఆలయ ధర్మకర్తలు సత్యనారాయణ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నూతన చైర్మన్ ఈదులకంటి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. వందలాది సంవత్సరాల చరిత్ర కలిగిన కర్మన్ ఘాట్ ధ్యానాంజనేయ దేవాలయానికి చైర్మన్ గా ఎన్నిక కావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానని అన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో పాటు ఆలయ అభివృద్ధికి పాటుపడతామని అన్నారు. తమ నియామకానికి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మంత్రి కొండ సురేఖ, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్,మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఈదులకంటి సత్యనారాయణ రెడ్డి ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు దిండు ప్రవీణ్ గౌడ్, తోకటి కిరణ్ కుమార్, సింగంశెట్టి శ్రీనివాస్, జనంపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, నారాయణ దుర్గా రెడ్డి, కుకునూరి గోపాల్ రెడ్డి, పూల నాగరాజు, కంచర్ల కవిత, ఓరుగంటి నరేష్, కొంద్ర సంతోష్ కుమార్, ఎనుముల రవీందర్ రెడ్డి, బండి గారి శ్రీనివాస్ గౌడ్, ఎక్స్ అఫీసియో మెంబర్ ఎస్ అంబా ప్రసాద్ ఆలయ అర్చకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ రాజశేఖర్ రెడ్డి లాప్రోస్కోపీ హాస్పటల్ ఘనంగా పదవ వార్షికోత్సవ వేడుకులు






ఎల్బీనగర్/ నగరనిజం: ఎల్బీనగర్ రంగారెడ్డి కోర్టు సమీపంలోని చిత్రలేఅవుట్ కాలనీలో ఉన్న డాక్టర్ అనిత రెడ్డి,డాక్టర్ రాజశేఖర్ రెడ్డి నేతృతంలో డాక్టర్ రాజశేఖర్ రెడ్డి లాప్రోస్కోపీ హాస్పటల్ పదవ వార్షికోత్సవాన్ని శనివారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్పటల్ వ్యవస్థాపకులు డాక్టర్ కె. అనిత రెడ్డి ప్రత్యేకంగా కేక్ కట్ చేసి సిబ్బందితో కలిసి వేడుకలు జరిపారు. కార్యక్రమంలో హాస్పటల్ సిబ్బంది, వైద్యులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ కె.అనిత రెడ్డి మాట్లాడుతూ,"గత పదేళ్లలో అనేక మంది రోగులకు విజయవంతంగా లాప్రోస్కోపీ శస్త్రచికిత్సలు నిర్వహించాం. నాణ్యమైన వైద్య సేవలతో మా హాస్పటల్ ఈ ప్రాంతంలోని అత్యుత్తమ ఆరోగ్య సేవా సంస్థగా నిలిచింది. పెద్దసంఖ్యలో రోగులు తమ బంధువుల సూచనలతో మమ్మల్ని సంప్రదించడం గర్వకారణం. ఇటీవల ఐదు కిలోల పై బ్రాడ్ తొలగించిన కేసు గిన్నిస్ రికార్డుకు తగినట్టిదే. ఇది మా వైద్య బృందం సాంకేతిక నైపుణ్యాన్ని సూచిస్తుంది. హాస్పటల్ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న మా సిబ్బంది కృషికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా" అని అన్నారు.అనంతరం డాక్టర్ కే.రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ,.. "ఇప్పటివరకు వేలాదిమందికి ఆరోగ్య సేవలు అందించాం. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు లాప్రోస్కోపీ సర్జరీలు తక్కువ ఖర్చుతో అందించడమే మా లక్ష్యం. ఈ పదేళ్ల ప్రయాణంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నాం. రాబోయే రోజుల్లో మరిన్ని ఆధునిక సౌకర్యాలతో హాస్పటల్ సేవలను విస్తరించి, ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు కట్టుబడి ఉన్నాం" అని తెలిపారు.వేడుకల సందర్భంగా హాస్పటల్ సిబ్బందికి బహుమతులు అందజేశారు. కార్యక్రమం ముగింపు వరకు ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# నూతన గృహప్రవేశ శుభ కార్యక్రమంలో పాల్గొన్న బుయ్యని శ్రీనివాస రెడ్డి ఆర్బిఓఎల్ సీఈవో





నగరనిజం తాండూర్ ప్రతినిధి జూన్ 7::::వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ప్రభాకర్ గౌడ్ ఆహ్వానం మేరకు వారి అక్క గారి నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన బుయ్యని శ్రీనివాస్ రెడ్డి ఆర్బిఓఎల్ సిఈఓ పాల్గొని శుభాభివందనలు తెలియజేసారు .ఈ కార్యక్రమంలో యాలాల మండల పార్టీ మాజీ అధ్యక్షులు అయ్యగాళ్ళ భీమయ్య, బషీరాబాద్ మండల మాజీ అధ్యక్షులు శంకరయ్య, వికాస్, బంటుమల్లప్ప, బంటు వేణు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ జన్మదిన వేడుకలు

- స్పీకర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చిన్ననాటి మిత్రుడు





నగర నిజం తాండూర్ ప్రతినిధి జూన్ 7:తాండూర్ :వికారాబాద్ నియోజకవర్గంతో పాటుగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు, అధికారులు, బంధు మిత్రులు వికారాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి విచ్చేసి స్పీకర్ ప్రసాద్ కుమార్ ని కలిసి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు. వేద పండితులు మంత్రోచ్చారణతో ఆశీర్వదించారు.

- స్పీకర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చిన్ననాటి మిత్రుడు

వికారాబాద్ జిల్లా తాండూర్ కుమ్మరి గల్లీకి చెందిన చిన్ననాటి మిత్రుడు, 55 సంవత్సరాల ప్రేమ అభిమానంతో మహమ్మద్ అఖ్లక్ హుస్సేన్, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా స్పీకర్ ఆయు రారోగ్యాలతో, సుఖ సంతోషాలతో చిరకాలం ప్రజాసేవలో కొనసాగాలని, మరెన్నో ఇటువంటి జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# గోపాలాపూర్‌లో బడిబాట




కొల్లాపూర్ జూన్ 7 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రమ్): శనివారం ఉదయము పాన్ గల్ మండలం ప్రాథమికోన్నత పాఠశాల గోపులాపూర్ గ్రామంలో బడిబాట మండల విద్యాశాఖ అద్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రమేష్, శ్రీమతి యాదమ్మ, సిఆర్పి గోవిందులు పాల్గొన్నారు. ఒక పక్కన గోపులాపూర్ గ్రామంలో గ్రామ దేవత పండగ మరో పక్కన బడిబాట కార్యక్రమం ఊరంతా కోలాహలంగా హడావిడిగా ఉన్నది. ఏడవ తరగతి పాసైన విద్యార్థులు, గురుకుల పాఠశాల సీట్లు సాధించిన విద్యార్థులు మొత్తం కలిపి సుమారుగా 30 మంది విద్యార్థులు బడిని వీడుతున్న సందర్భంలో కనీసం 30 మంది విద్యార్థుల నమోదు, ఆపైన విద్యార్థుల నమోదు పెంపుదల చేయవలసిన లక్ష్యం ఉన్నది. యుపిఎస్ గోపులాపూర్ పాఠశాల ముందు గొప్ప టార్గెట్ ఫిక్స్ అయి ఉన్నది. ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం చేస్తున్న కృషి మరియు చక్కటి పాఠశాల పరిసరాల వాతావరణం కారణంగా తమ ముందున్న లక్ష్యాన్ని సాధిస్తారని ఆశిస్తున్నామని మండల విద్యాధికారి పేర్కొన్నారు.

# నూతన తహసీల్దార్ ను శాలువాతో ఘనంగా సన్మానం



(నగర నిజం): సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం కు నూతనంగా వచ్చిన తహసీల్దార్ఆశాజ్యోతి ని ఇందూర్ మాజీ ఎంపీటీసీ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు నిరుపేదల పెన్నిధి పేద ప్రజల నాయకుడు ప్రజలు మెచ్చిన నాయకుడు మహంకాళి బక్రీద్ పండుగ సందర్భంగా నూతన తహసీల్దార్ ను శాలువాతో ఘనంగా సన్మానించి మండలంలోని నిరుపేదలకు ఏ చిన్న భూమి యొక్క సమస్య రాకుంట అలాగే తహసీల్దార్ కార్యాలయంలో పాస్ బుక్ ప్రింటర్ లేక చాలా సంవత్సరాల నుండి రైతులు ఇబ్బంది పడుతున్నారు అని భూమి కి సంబందించిన కోర్ట్ కేసు ల బుక్ చెకింగ్ బుక్ కూడా కొత్తది అమలు చెయాలనీ చాలా కోర్ట్ కేసులు లోక్ ఆదాలత్ ద్వారా పరిష్కారం అయ్యాయని ప్రవేట్ ధరణి ఆపరేటర్లు రైతుల దగ్గర స్లాట్ బుకింగ్ కు రూపాయలు 1000 వసులు చేస్తూ కంప్యూటర్ ఆపరేటర్ తో మాట్లాడుకొని తహసీల్దార్ కు తెల్వకుంట చాలా అక్రమాలకు పాల్పడ్డరని కావున ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా రైతులకు సమస్య రాకుంట టైం ప్రకారం స్లాట్ బుకింగ్ ప్రకారం రిజిస్ట్రేషన్ లు చెయ్యాలని ఇనాం పట్టాలు పొందని రైతులకు మరియు సీలింగ్ పట్టాలు పేరు పై నమోదు కానీ రైతులకు న్యాయం చెయాలనీ తహసీల్దార్ ఆశా జ్యోతి కి వారు చెప్పటం జరిగింది తహసీల్దార్ రైతులకు ఏ ఇబ్బంది లేకుంట అవినీతికి తావులేకుంట చూస్తానని మండలం లో ని సమస్యలను వెంటనే నెరవేరుస్తానని హామీ ఇచ్చారు

# ' దేవిడి వేణుగోపాల్ రెడ్డికి శుభాకాంక్షల వెల్లువ '

- వేణుగోపాల్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పలువురు నేతలు
- ప్రజా సంక్షేమానికి వేణుగోపాల్ రెడ్డి చూపుతున్న కార్యదక్షత ఆదర్శనీయం
- వేణుగోపాల్ రెడ్డికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపిన ముస్లిం సోదరులు





ఇబ్రహీంపట్నం, జూన్ 7 ( నగరనిజం) : పెద్ద అంబర్పేట్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు దేవిడి వేణుగోపాల్ రెడ్డికి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. శనివారం ఆయన జన్మదిన వేడుకల సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు వేణుగోపాల్ రెడ్డిని తమ యొక్క నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్ప గుచ్చాలాలూ అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వివిధ కాలనీల వాసులు, అభిమానులు భారీగా తరలివచ్చి దేవిడి వేణుగోపాల్ రెడ్డిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తట్టి అన్నారం మైనారిటీ యూత్ అధ్యక్షులు మొహమ్మద్ ఉస్మాన్ అలీ ఆధ్వర్యంలో ఘనంగా ఆయన జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ... ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తూ, ప్రజల మన్ననలు పొందుతూ నిరంతరం ప్రజా సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తున్న వేణుగోపాల్ రెడ్డి ఆయుష్,ఆరోగ్యాలతో కలకాలం జీవించాలని ఆకాంక్షించారు. జననేతగా, జనం మెచ్చిన నేతగా, కాంగ్రెస్ పార్టీకి పెద్ద దిక్కుగా ఉంటూ, కాంగ్రెస్ పార్టీకి, ప్రజా సంక్షేమానికి వేణుగోపాల్ రెడ్డి చూపుతున్న కార్యదక్షత ఆదర్శనీయమని ప్రశంసించారు. భవిష్యత్తులో ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని, ప్రజా సేవలో ఎల్లప్పుడూ ముందుండాలని పలువురు నేతలు ఆకాంక్షించారు. తట్టి అన్నారం, వివిధ కాలనీల అభివృద్ధిలో ఆయన చూపుతున్న ఆదరణ ఆమోఘం అని కొనియాడారు. కాలనీలలో ఎవరికి ఎలాంటి ఆపద వచ్చినా క్షణాల్లో వారికి అండగా నిలబడే గొప్ప నాయకుడు వేణుగోపాల్ రెడ్డి అని చెప్పారు. నీతి, నిజాయితీగా నిబద్ధతతో పనిచేసే నాయకులు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారని పేర్కొన్నారు. వేణుగోపాల్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని, మరింత ఉన్నత స్థానంలో ఉండాలని పలువురు ఆకాంక్షించారు. అనంతరం దేవిడి వేణుగోపాల్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా ముస్లిం మైనారిటీ సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. జన్మదిన వేడుకల్లో ముస్లిం సోదరులు, పలువురు నేతలు పాల్గొన్నారు.

# ఆడపడుచుల జీవితాల్లో వెలుగులు నింపడమే తమ ధ్యేయం

- యాచారం మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్
- పేదింటి ఆడపడుచు వివాహాలకు రూ.50 వేల ఆర్థిక సహాయం
- బట్టు శ్రీనివాస్ సేవలకు వెల్లువెత్తుతున్న గ్రామస్థుల అభినందనలు



ఇబ్రహీంపట్నం, జూన్ 7 ( నగరనిజం ) : ఆడపడుచుల జీవితాల్లో వెలుగులు నింపడమే తమ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ అన్నారు. శనివారం యాచారం మండల పరిధిలోని మాల్ గ్రామానికి గుడుగుంట్ల సునీత – రమేష్ దంపతుల కుమార్తె పూజ, గుడుగుంట్ల నిర్మల – కుమార్ దంపతుల కుమార్తె కవిత, పద్మ – రాములు ధంపతుల కుమార్తె అశ్విని, వస్కుల అండాలు – రాములు దంపతుల కుమార్తె శివలీల, ముధిగొండ మంజుల – రామచంద్రి ధంపతుల కుమార్తె అనుష వివాహాలకు కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ తమ వంతు సాయంగా ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున మొత్తం రూ.50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బట్టు శ్రీనివాస్ మాట్లాడుతూ... ఆడపడుచుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆడబిడ్డల పెండ్లిలకు తల్లిదండ్రులకు భారం కాకూడదనే ఉద్దేశంతో తమకు తోచిన సహాయం అందజేస్తున్నట్లు తెలిపారు. ఆడబిడ్డలు ఆనందంగా ఉండడమే తమ ధ్యేయమని అన్నారు. సంపాదనలో సగభాగం పేదవారికి సాయపడడమే తమ లక్ష్యమని అన్నారు. తమకు అందించిన ఈ సాయం ఆ కుటుంబానికి బాసటగా నిలుస్తుందన్నారు. కడు పేదరికంలో పుట్టిన కుటుంబాలను మానవతా దృక్పథంతో ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామంలో పేద ప్రజలకు ఎలాంటి సహాయ,సహకారాలు కావాలన్న ఆదుకోవడంలో తాము ఎల్లవేళలా ముందుంటానని తెలిపారు. అనంతరం ఆడపడుచుల కుటుంబ సభ్యులు బట్టు శ్రీనివాస్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బట్టు శ్రీనివాస్ సేవల పట్ల గ్రామంలో, మండలంలో అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిన్నోళ్ల పద్మజ జహంగీర్, మాజీ వార్డు సభ్యులు వెంకటేష్, చిన్నోళ్ళ వెంకటయ్య, వీహెచ్పీసీ అధ్యక్షులు ఈశ్వర్, నాయకులు యాదయ్య, రాములు, కృష్ణ, కుమార్, బుచ్చయ్య, పర్వతాలు, సాయిలు, సోమయ్య, కృష్ణయ్య, వెంకటేష్, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ' బీజేపీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలి '

- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలి
- మోదీ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటి సభ్యులు బోసుపల్లి ప్రతాప్



ఇబ్రహీంపట్నం, జూన్ 7 ( నగరనిజం ) : బీజేపీ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలని బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటి సభ్యులు బోసుపల్లి ప్రతాప్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటేందుకు బీజేపీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. శనివారం ఆదిభట్ల మున్సిపల్ పరిధిలోని బొంగులూర్ కల్లెం జంగారెడ్డి గార్డెన్ లో బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు గజ్జల నరసింహ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బోసుపల్లి ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ...11 సంవత్సరాల మోడీజీ పాలనను ప్రజలకు వివరించాలన్నారు. ఈ నెల 21న ప్రతి ఒక్కరూ యోగా దినోత్సవంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలే పార్టీకి బలం, బలగం అన్నారు. భూత్ లెవల్ నుంచి పార్టీని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. మోదీ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ మోసపూరిత హామీలను ప్రజలకు వివరించాలన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమమే బీజేపీ లక్ష్యమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలను బీజేపీ కైవసం చేసుకోవాలని, ఆ దిశగా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసే దిశగా అడుగులు వేయాలని కోరారు. పర్యావరణ, శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్, శక్తి కేంద్రాలలో రచ్చబండ, పథకాల పోరాటాల గురించి వివరించారు. అలాగే ఆపరేషన్ సింధూర్ నిర్వహించిన తీరు గురించి వివరించారు. అంతకుముందు జ్యోతి ప్రజ్వలన చేసి, మొక్కలు నాటారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అర్జున్ రెడ్డి, జిల్లా కార్యదర్శి పొట్టి రాములు, రాష్ట్ర ఓబీసీ కార్యవర్గ సభ్యులు లక్ష్మీపతి, జిల్లా మీడియా నాయకులు అశోక్ గౌడ్, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి కోరే శివ, గీతా సెల్ కన్వీనర్ యాదయ్య, మహిళా మోర్చా అధ్యక్షురాలు శ్రీదేవి, కిసాన్ మోర్చా అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, నరేందర్ చారి, ముద్దం భరత్, తదితరులు పాల్గొన్నారు.

# ' భూభారతితో రైతులకు ఎంతో మేలు '

- రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలు పరిష్కారం
- కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ ముదిరాజ్



ఇబ్రహీంపట్నం, జూన్ 7 ( నగరనిజం ) : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి రెవెన్యూ చట్టంతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని యాచారం మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కోసం ఒక స్పష్టమైన చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. చాలాకాలంగా రైతులు భూ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పట్టాదారు పాసుపుస్తకంలో పేర్లు తప్పుగా నమోదు కావడం, భూ విస్తీర్ణం తప్పుగా నమోదు కావడం వంటి సమస్యలతో పాటు మరెన్నో సమస్యలను పరిష్కరించేందుకు నూతన 'చట్టం ఎంతో దోహదపడుతుందని వివరించారు. రెవెన్యూ సదస్సులలో భూమికి సంబంధిత సమస్యల అర్జీలను స్వీకరించి అధికారులు అక్కడే పరిశీలించి పరిష్కరిస్తారని తెలిపారు. భూ వివాదాలకు తావు లేకుండా రైతులకు సంబంధించిన భూములపై వారికి పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం అనేక కొత్త అంశాలను కొత్త చట్టంలో పొందుపరిచిందని స్పష్టం చేశారు. గత పదేళ్లలో రైతులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులను అన్ని విధాలా మోసం చేసిందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రెవెన్యూ సదస్సులను రైతులు భూ యజమానులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రెవెన్యూ సదస్సుల్లో ప్రతి అర్జీకి తగు న్యాయం జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని ఆయన స్పష్టం చేశారు.

# త్యాగానికి ప్రతీక బక్రీద్ : విష్ణువర్ధన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం, జూన్ 7 ( నగరనిజం ) : త్యాగానికి ప్రతీక బక్రీద్ అని, అల్లా దయతో తెలంగాణ సుభిక్షంగా ఉండాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. శనివారం బక్రీద్ పండుగను పురస్కరించుకుని మంచాల మండల పరిధిలోని ఆరుట్ల గ్రామంలోని ఈద్గాలో వారు పాల్గొని ముస్లింలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. సహనం ఈ పండుగ ఇచ్చే మంచి సందేశాలు అన్నారు. దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ బక్రీద్ నిర్వహించుకుంటున్నట్లు తెలిపారు. భక్తిభావం, విశ్వాసం, కరుణ, ఐక్యతకు సంకేతమైన ఈ పండుగను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలన్నారు. ఈ పండుగ సోదరభావం, ఐక్యతకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. అల్లా ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడు ఉండాలని ఆకాంక్షించారు. వారి వెంట ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్, మాజీ సర్పంచ్ యాదయ్య, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండీ యూసుఫ్ అలీ, మార సురేష్, కాంగ్రెస్ నాయకులు, ముస్లిం సోదరులు ఉన్నారు.

# నమ్మించి మోసం చేసిన సైబర్ నేరగాళ్లు

● బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు




మహేశ్వరం జూన్ 08 (నగరనిజం) : నమ్మించి భారీ మోసం చేసిన సంఘటన మహేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలో రామచంద్రగూడ గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. సిఐ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం.. సెల్ ఫోన్ టవర్ బిగించుకుంటే నెలకు నలభై ఐదు వేల రూపాయలు ఇస్తామని పది సంవత్సరాలకు ఒప్పందం చేసుకుంటే నలభై లక్షలు చెల్లిస్తామంటూ మహేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలోని రామచంద్రగూడ గ్రామానికి చెందిన రాత్లావత్ శ్రీనుకు సివిస్టి కంపెనీకి సంబంధించి ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు నమ్మబలికారని తెలిపారు. ఆ సంస్థ పేరు చెప్పి లాయర్ అగ్రిమెంట్ చార్జీల కోసం ఐదు వేల రూపాయలంటు ఆదాయ పన్ను కోసం నలభై వేల రూపాయలు అని నమ్మించి మొత్తం నలభై ఐదు వేల రూపాయలను రామచంద్ర గూడ కు చెందిన రాత్లావత్ శ్రీను నుండి ఆన్లైన్ ద్వారా ఫోన్ పే చేయించుకున్నారన్నారు. తర్వాత అదే నెంబర్ కు బాధితుడు ఫోన్ చేయడంతో ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి ఉందన్నారు. అనంతరం తను మోసపోయానని గుర్తించి మహేశ్వరం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. బాధితుని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.

# బీసీ, ఎస్సీ, ఎస్టీలవి త్యాగాలు..రెడ్డి, రావులవి భోగాలు

● ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు తులసిగారి రవీందర్




ఇబ్రహీంపట్నం, జూన్ 7 ( నగరనిజం ) : తెలంగాణ సాధన కోసం త్యాగాలు చేసింది బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలని బోగాలు మాత్రం రెడ్డి, రావులు కులాల వారు అనుభవిస్తున్నారని ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు తులసిగారి రవీందర్ అన్నారు. శనివారం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అమరవీరుల స్థూపాలకు తెలంగాణ బీసీ, ఎస్సీ, ఎస్టీ అమరవీరుల స్థూపం అని రాసి పెట్టాలని బీసీ, ఎస్టీ, ఎస్టీ జేఏసీ కన్వీనర్ డా. విశారదన్ మహారాజ్ ఆదేశానుసారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో డీఎస్పీ రాష్ట్ర నాయకులు రవీందర్ ఆధ్వర్యంలో అమరువీరుల స్థూపానికి తెలంగాణ బీసీ, ఎస్సీ, ఎస్టీ అమరవీరుల స్తూపం అని నామకరణం చేశారు. రాబోయే రోజుల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీలు రాజ్యాదికారంలోకి వచ్చే విధంగా చైతన్యం కావాలన్నారు. బీసీ, ఎస్సీ , ఎస్టీలు రాజ్యాధికారం సాధించినప్పుడే ప్రాణ త్యాగం చేసిన 1200 మంది ఆత్మ శాంతిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కో ఆర్డినేషన్ కమిటీ సభ్యులు ప్రదీప్, భాస్కర్, భరత్ గౌడ్, శ్రావణ్, రాము, లింగస్వామీ, ఆనంద్, తదితరులున్నారు.

# ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

**జగధాంభ మోరమాదేవి దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి**

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి**

**బోడకొండలో జగధాంభ మేరమాదేవి ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవం**



ఇబ్రహీంపట్నం, జూన్ 7 ( నగరనిజం ) : ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి అన్నారు. శనివారం మంచాల మండల పరిధిలోని బోడకొండ గ్రామంలో నిర్వహించిన జగదాంబ మేరమాదేవి ఆలయ ధజజస్తంభ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను కలిగి ఉండాలన్నారు. జగదాంబ మేరమాదేవి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురవాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, రైతులంతా బాగుండాలని ఆ జగదాంబ మేరమాదేవున్ని ప్రార్థించినట్లు తెలిపారు. జగదాంబ మేరమాదేవి ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఆలయ అభివృద్ధికి తమ వంతుగా కృషి చేస్తానన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డిని, కాంగ్రెస్ నాయకులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు జయమ్మ, కాంగ్రెస్ సేవాదళ్ ఉపాధ్యక్షులు మంకాల దాసు, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొర్ర పాండు, కాంగ్రెస్ నాయకులు ఎడ్మా నరేందర్ రెడ్డి, రమాకాంత్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# త్యాగానికి ప్రతీక బక్రీద్



మొయినాబాద్ మున్సిపాలిటీ, జూన్ 7 ( నగరనిజం ) : త్యాగానికి ప్రతీక బక్రీద్ అని, అల్లా దయతో అందరూ సుభిక్షంగా ఉండాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు ముస్లిం మైనార్టీ సోదరులు అన్నారు. శనివారం బక్రీద్ పండుగను పురస్కరించుకుని మున్సిపాలిటీ పరిధిలోని చిలుకూరులో గ్రామంలోని ఈద్గాలో వారు పాల్గొని ముస్లింలు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. మత పెద్దలు మాట్లాడుతూ సహనం ఈ పండుగ ఇచ్చే మంచి సందేశాలు అన్నారు. దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ బక్రీద్ నిర్వహించుకుంటున్నట్లు తెలిపారు. భక్తిభావం, విశ్వాసం, కరుణ, ఐక్యతకు సంకేతమైన ఈ పండుగను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలన్నారు. ఈ పండుగ సోదరభావం, ఐక్యతకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. అల్లా ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడు ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ కోఆప్షన్ మెంబర్ మక్బూల్ , మైమూద్, ఖదీర్, మైబూబ్, అహ్మద్ , జలీల్, నియాజుద్దీన్ , అజీముద్దీన్,పిల్లలు, యువత, వృద్ధులు ఎంతో ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొని పండుగను ఆనందంగా జరుపుకున్నారు.

# నాగోల్ ఆనంద్ నగర్ లోని స్వాదిష్ ఫ్యామిలీ రెస్టారెంట్ లో 100% ప్యూర్ వెజ్ ఐటమ్స్ లభ్యం








నాగోల్ /నగర నిజం : నాగోల్ డివిజన్ బండ్లగూడ ఆనంద్ నగర్ లోని మోర్ సూపర్ మార్కెట్ పక్కన ప్రొప్రైటర్ రామ్ ముందడ నేతృత్వంలో ఏర్పాటు చేసిన స్వాదిష్ ఫ్యామిలీ రెస్టారెంట్ లో 100% ప్యూర్ వెజ్ ఐటమ్స్, సుచి శుభ్రతతో సరికొత్త రుచులతో లభిస్తున్నాయి. ఈ సందర్భంగా ప్రొప్రైటర్ రామ్ ముందడ మాట్లాడుతూ మా వద్ద సుచి శుభ్రతతో సరికొత్త రుచులతో వెజ్ ఐటమ్స్ ఇండియన్స్, చైనీస్, కర్రీస్, తందూరి, అన్ని రకాలైన వెజ్ బిర్యానీ, రోటీలు ముఖ్యంగా వచ్చేసి మంగోలియన్ పన్నీర్, ఇటాలియన్ పన్నీర్, పంజాబీ పన్నీర్, పన్నీర్ అఫ్గాని, పన్నీర్ చమీన్ వాటికి కాంబినేషన్ గా బటర్ నాన్, కొత్తిమీర్ బటర్ నాన్, ప్లేన్ రోటి, బటర్ రోటి, పరాటా, ఆలు పరోటా అందుబాటు ధరల్లో లభిస్తున్నాయని అన్నారు. అలాగే స్విగ్గి జొమాటోలో కూడా మా సేవలు వినియోగించుకోవచ్చు అని తెలిపారు. మరిన్ని వివరాల కొరకు గూగుల్లో మా అడ్రస్ తెలుసుకోవచ్చని అన్నారు. ఫోన్ ద్వారా అయితే




**8555954789, 8142701716**
**నెంబర్లకు సంప్రదించాల్సిందిగా కోరారు.**

# “వికసిత్ కృషి సంకల్పఅభియాన్’ పద్ధతిలో జరిపిన 10వ రోజు కార్యక్రమాన్ని రంగారెడ్డి జిల్లాలో విజయవంతం









శంకర్ పల్లి, జూన్ 7 (నగర నిజం): ఖర్చులు తగ్గించుకుంటూ దిగుబడిని పెంచేందుకు వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు పాటించాలన్న సందేశంతో “విక్షిత్ కృషి సంకల్పఅభియాన్’ పద్ధతిలో జరిపిన 10వ రోజు కార్యక్రమాన్ని రంగారెడ్డి జిల్లాలో విజయవంతంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమాన్ని ఐసిఏఆర్-సిఆర్ఐడిఏ, రంగారెడ్డి కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) శాస్త్రవేత్తలు స్థానిక రైతులతో కలిసి నిర్వహించారు. వ్యవసాయంలో తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించే విధానాలపై చర్చలు సాగాయి. రైతులు ఎదుర్కొంటున్న సవాళ్లకు శాస్త్రీయ పరిష్కారాలు ఏవో చెప్పి, తగిన మార్గదర్శకాలు అందించారు. శంకర్‌పల్లి మండలంలోని నిజనువాడ, కొడంకల్, కొత్తపల్లి గ్రామాల్లో తొలి బృందం పర్యటించగా, రెండో బృందం కందవాడ, ఫాల్గుట్ట, కెట్టిరెడ్డిపల్లిలో, మూడో బృందం సురంగల్, ముర్తుజాగూడ, పెద్దమంగళారం ప్రాంతాల్లో కార్యక్రమాలు చేపట్టింది. వినూత్న వ్యవసాయ సాంకేతికతలైన డ్రోన్లు, ఐఒటీ పరికరాల వాడకంపై రైతులకు అవగాహన కలిగించారు. నేల ఆరోగ్య కార్డులు, నాణ్యమైన విత్తనాల పంపిణీ, కలుపు, తెగుళ్ల నివారణ, ఎరువుల లభ్యత, నీటి పారుదల, పంట బీమా, వ్యవసాయ యంత్రాలపై సబ్సిడీల గురించి శాస్త్రవేత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భార్గవి, డాక్టర్ గౌతమ్ చౌహాన్, డాక్టర్ దిలీప్ వంటి వ్యవసాయ శాస్త్రవేత్తలు మాట్లాడుతూ వ్యవసాయ రంగంలోని పరిష్కారాలను సమాజానికి చేరవేయడమే లక్ష్యంగా ఈ యాత్ర సాగుతోందన్నారు. సుస్థిర వ్యవసాయ పద్ధతులు, పర్యావరణ పరిరక్షణతో పాటు రైతుల ఆదాయాన్ని పెంచే మార్గాలపై చర్చలు సాగాయి. మొత్తంగా ఈ రోజు 3 మండలాల్లోని 9 గ్రామాలలో 1310 మంది రైతులు, యువ నిపుణులు పాల్గొనడం విశేషం. వ్యవసాయ పరిశోధనల ఫలితాలను రైతుల దాకా చేర్చే ప్రయత్నంగా ఈ కార్యక్రమం నిలిచిందని నిర్వాహకులు తెలిపారు.



# మూన్ వాకర్ డాన్స్ స్టూడియో ఏండబ్ల్యూడిఎస్ ఫెస్ట్ 2025 12వ సమ్మర్ క్యాంప్ ముగింపు వేడుకలు




















కొత్తపేట్ / నగరనిజం: మూన్ వాకర్ డాన్స్ స్టూడియో నిర్వాహకులు చక్రి ఆధ్వర్యంలో ఏండబ్ల్యూడిఎస్ ఫెస్ట్ 2025 12వ సమ్మర్ క్యాంప్ క్లోసింగ్ సెరమని కొత్తపేట్ బాబు జగ్జీవన్ భవన్ లో శనివారం నాడు ఎంతో ఘనంగా ముగిసింది. ముఖ్య అతిథులుగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర నాయకులు, స్పోక్ పర్సన్ చికోటి ప్రవీణ్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా విద్యార్థులు వివిధ వేషధారణలో తమ నృత్యాలతో అందరిని ఆకట్టుకున్నారు. అనంతరం చికోటి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఇక్కడికి రావడం చాలా ఆనందంగా ఉందని వీళ్ళ డాన్స్ చూసి చాలా సంబరం అనిపిస్తుందని అన్నారు. కళను అందరు ప్రోత్సహించాలని కళలపై ఆసక్తి లేని వాళ్ళ జీవచ్ఛవమని తెలిపారు. చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. డాన్స్ ఒత్తిడిని తగ్గిస్తుందని శారీరిక దృఢత్వాన్ని పెంచుతుందని తద్వారా ఏకాగ్రత పెరుగుతుందని అన్నారు. తనని ఇక్కడికి ఆహ్వానించిన నిర్వాహకులు చక్రీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇతను భవిష్యత్తులో మంచి డాన్సర్లను తయారు చేసి దేశానికి అందిస్తాడని ఆకాంక్షించారు. తదనంతరం నిర్వాహకులు చక్రి మాట్లాడుతూ చికోటి ప్రవీణ్ తన కార్యక్రమానికి రావడం చాలా సంతోషంగా ఉందని ఇది అదృష్టం అని అన్నారు. విచ్చేసినందుకు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో పిల్లలు ఇంకా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఆ తర్వాత ముఖ్య అతిథులు విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. ఆ తర్వాత ముఖ్యఅతిథిలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE